సాక్షి విజయవాడ సిటీ

ఎన్టీఆర్ జిల్లా

ఆదివారం | 30 | ఏప్రిల్ | 2023



ఇళ్ల నిర్మాణం పరిశీలన

గన్నవరం: కేసరపల్లి శివారులో ఉన్న జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాన్ని కృష్ణా జిల్లా కలెక్టర్ రాజాబాబు శనివారం పరిశీలించారు. నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.



నృత్య నీరాజనం

విజయవాడ కల్చరల్: అంతర్జాతీయ నృత్య దినోత్సవం, నాట్యాచార్యుడు నటరాజ రామకృష్ణ శత జయంతి సందర్భంగా శనివారం కళాకారుల నృత్య ప్రదర్శనలు మనోహరంగా సాగాయి.



సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సేవలో..

మోపిదేవి: స్థానిక శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని విశాఖపట్నం శ్రీ సౌభాగ్య భువనేశ్వరి పీఠాధిపతి శ్రీ రామానంద భారతి స్వామి శనివారం దర్శించుకున్నారు.

న్యూస్‌రీల్

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష



కంకిపాడు(పెనమలూరు): జవహర్ నవోదయ (వేలేరు) విద్యాలయ ప్రవేశ పరీక్ష-2023 ప్రశాంతంగా జరిగింది. నవోదయ విద్యాలయలో ఆరో తరగతిలో విద్యార్థులకు ప్రవేశం కల్పించేందుకు జిల్లా విద్యాశాఖ పర్యవేక్షణలో ఉమ్మడి ప్రభుత్వ పరీక్షల విభాగం శనివారం పరీక్ష నిర్వహించింది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో 22 పరీక్ష కేంద్రాలను ఏర్పాటుచేశారు. కృష్ణా జిల్లాలో పది, ఎన్టీఆర్ జిల్లాలో తొమ్మిది, ఏలూరు జిల్లాలో మూడు కేంద్రాల్లో పరీక్ష జరిగింది. 3,032 మంది విద్యార్థులకు 2,678 మంది పరీక్ష రాశారు. 354 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు పరీక్ష కొనసాగింది. గన్నవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలురు)లో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని కృష్ణా డీఈఓ తాహెరా సుల్తానా తనిఖీ చేశారు. విద్యార్థులకు కల్పించిన వసతులను పరిశీలించారు. మచిలీపట్నంలోని ప్రభుత్వ రాంజీ ఉన్నత పాఠశాలను ఉమ్మడి ప్రభుత్వ పరీక్షల విభాగం సహాయ కమిషనర్ ఎం.డేవిడ్‌రాజు సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రవేశ పరీక్ష నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలను సమర్థంగా నిర్వహించామని తాహెరా సుల్తానా తెలిపారు.

శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించాలి



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించి ఎన్టీఆర్ జిల్లాకు మంచి పేరు తేవాలని జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు డీఈఓ సి.వి.రేణుక సూచించారు. ఇన్‌స్పైర్ మనాక్ అవార్డ్స్ ప్రోగ్రాంలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన నలుగురు విద్యార్థులను ఆమె అభినందించారు. తన కార్యాలయంలో విద్యార్థులకు శనివారం సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డీఈఓ రేణుక మాట్లాడుతూ.. 2021- 22 సంవత్సరంలో ఇన్‌స్పైర్ మనాక్ అవార్డ్స్‌కు 14 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని పేర్కొన్నారు. కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో నాలుగు ప్రాజెక్టులు జాతీయ స్థాయికి ఎంపికయ్యాయని తెలిపారు. జాతీయస్థాయి పోటీలు వచ్చే జూన్ నెలలో జరిగే అవకాశం ఉందన్నారు. ఈ ప్రాజెక్టుల వివరాలను సైన్స్ అధికారి హుస్సేన్‌ను అడిగి తెలుసుకున్నారు.

ఏసీఏ సెంట్రల్ జోన్ విజేత కృష్ణా

విజయవాడ స్పోర్ట్స్: ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ) అండర్-23 సెంట్రల్ జోన్ అంతర్ జిల్లాల వన్డే లీగ్ క్రికెట్ మ్యాచ్‌ల విజేతగా కృష్ణాజిల్లా జట్టు నిలిచింది. ఈ నెల 26వ తేదీ నుంచి మూలపాడు ఏసీఏ మైదానాల్లో నిర్వహిస్తున్న ఈ మ్యాచ్‌లు శనివారం ముగిశాయి. కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి, ప్రకాశం జిల్లా జట్లు ఈ టోర్నీకి ప్రాతినిధ్యం వహించాయి. లీగ్ మ్యాచ్‌లు అన్నింటిల్లోనూ కృష్ణా జిల్లా జట్టు గెలుపొంది 12 పాయింట్లు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. గుంటూరు జట్టు ఎనిమిది పాయింట్లతో రెండో స్థానంలో, పశ్చిమగోదావరి, ప్రకాశం జట్లు చెరో నాలుగు పాయింట్లతో మూడు, నాలుగు స్థానాల్లో నిలిచాయి. ప్రథమ స్థానం సాధించిన జట్టును కృష్ణాజిల్లా క్రికెట్ అసోసియేషన్ అడహాక్ కమిటీ చైర్మన్ త్రినాథరాజు, కన్వీనర్ రవి శంకర్, కోచ్ ఎస్.రాంకుమార్, మూలపాడు గ్రౌండ్స్ కన్వీనర్ ఎ.శ్రీధర్ తదితరులు అభినందించారు.



ఈ చిత్రంలోని వ్యక్తిపేరు మానికల శ్రీను. సొంత ఇంటి నిర్మాణం అతని ఎన్నో ఏళ్ల కల. ఎక్కడి నుంచో వలస వచ్చి కంకిపాడు మండలం పునాదిపాడులో స్థిరపడ్డాడు. ఏళ్ల తరబడి ఇక్కడ నివసిస్తున్నా గతంలో ఏ ఒక్క పథకమూ అందలేదు. వైఎస్సార్ హయాంలో రేషన్‌కార్డు, ఆ తరువాత ఆధార్ కార్డు వచ్చింది. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక ఇళ్ల స్థలం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అర్హతలు ఉండటంతో అధికారులు ఇంటి స్థలాన్ని కేటాయించి, పక్కా ఇల్లు కూడా మంజూరు చేశారు. ప్రస్తుతం అతని ఇల్లు శ్లాబు దశకు చేరింది. 'జగన్ సారు వచ్చాక ఇళ్ల స్థలం వచ్చింది. సొంతిల్లు సమకూరుతోంది' అని శ్రీను సంతోషం వ్యక్తంచేస్తున్నారు.



బడికి వెళ్లొచ్చి ఇంటి వద్ద చదువుతున్న బాలలు

'మా పూర్వీకులు నెల్లూరు నుంచి గ్రామాలు తిరుగుతూ పునాదిపాడు చెరువు వద్దకు వచ్చి స్థిరపడ్డారు. ఏళ్ల తరబడి ఇక్కడే జీవిస్తున్నాం. పంచాయతీ అధికారులు స్పందించి పారిశుద్ధ్య కార్మికులుగా చేర్చుకుని ఉపాధి చూపారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక మాకు రేషన్‌కార్డు, ఆధార్ కార్డు వచ్చాయి. మా పిల్లల బడుల్లో చేరారు. అన్ని సంక్షేమ పథకాలు పథకాలు అందుతున్నాయి. ఇన్నేళ్లకు మాకు గుర్తింపు లభించింది' అని కత్తి పోలయ్య ఆనందం వ్యక్తంచేస్తున్నారు.

పునాదిపాడులో చురుగ్గా సాగుతున్న జగనన్న ఇళ్ల నిర్మాణాలు (ఇన్‌సెట్) చెరువు కట్టపై వలసజీవులు నివసిస్తున్న పాకలు





వలస జీవితాల్లో వెలుగు రేఖలు

- నంచార జాతులకు సర్కారు బాసట
- అక్కున చేర్చుకున్న పునాదిపాడు పంచాయతీ
- గుర్తింపు కార్డులు, స్థిర ఆవాసాలతో గౌరవం
- ఇళ్ల స్థలాలు మంజూరు.. సొంతింటి నిర్మాణాలు
- ఆనందోత్సాహాల్లో వలస జీవులు

కృష్ణా డెస్క్: నెల్లూరు పరిసర ప్రాంతాలకు చెందిన సంచార జాతుల (ఎస్టీ) వారు ఏడు దశాబ్దాల క్రితం కంకిపాడు మండలం పునాదిపాడు గ్రామానికి వలస వచ్చారు. పాత ప్లాస్టిక్ డబ్బాలు, సీసాలు ఏరుకోవటం, చేపలు, నత్తలు పట్టి విక్రయించడం, వ్యవసాయ పనుల సీజన్‌లో పంటపొలాల్లో ఎలుకలు పట్టడం వారి ప్రధాన జీవనాధారం. పునాదిపాడు పరిధిలోని శారదానగర్, చెరువు కట్టపై పాకలు వేసుకుని జీవిస్తున్నారు. ఉపాధి కోసం నెలలో 20 రోజుల పాటు వలస వెళ్లడం వారి జీవనశైలిలో భాగం. ఏళ్ల తరబడి గ్రామంలోనే నివసిస్తున్నా సరైన గుర్తింపు కార్డులు లేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక అభివృద్ధికి దూరంగా బతుకీడుస్తున్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక వలస జీవితాల్లో వచ్చిన అభ్యుదయంపై ప్రత్యేక కథనం ఇదీ..



శారదానగర్‌లో నివసిస్తున్న సంచార జాతికి చెందిన పేదలు

చీకటి జీవితాల్లో చిరునవ్వులు

తొలుత మూడు కుటుంబాలే వలస వచ్చాయి. ప్రస్తుతం వారి కుటుంబాల సంఖ్య 14కు చేరింది. జనాభా 40 మంది. చెరువు కట్ట వద్ద ఐదు, శారదా నగర్ వద్ద తొమ్మిది కుటుంబాలు పాకలు వేసుకుని జీవిస్తున్నాయి. పూరి పాకలు, టార్పాలిన్, పరదాలతో కట్టిన పాకల్లో ఏళ్ల తరబడి చీకటి జీవితాన్నే అనుభవిస్తున్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నాలుగు కుటుంబాలకు రేషన్‌కార్డులు అందాయి. దీంతో కొంత గుర్తింపు లభించినట్లయింది. ఆ తరువాత వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాకే వారి జీవితాల్లో వెలుగులు నిండాయి. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పంచాయతీ పాలకవర్గం, అధికారులు సంచార జాతుల కుటుంబాలకు ఆలంబనగా నిలిచాయి. శారదానగర్ కట్టపై ఉన్న సామాజిక స్థలాన్ని వారు ఇళ్లు నిర్మించుకునేందుకు కేటాయించారు. దీంతో అక్కడ పాకలు వేసుకుని నివసిస్తున్నారు. ఆరుగురిని పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులుగా చేర్చుకుని నెలకు ఒక్కొక్కరికి రూ.10,800 చెల్లిస్తున్నారు. ఇద్దరు వృద్ధులకు పింఛన్లు ఇస్తున్నారు. రెండు ప్రాంతాల్లోని ఆరుగురు చిన్నారులు ప్రభుత్వ పాఠశాలకు వెళ్తున్నారు. జగనన్న విద్యాకానుక కింద వారికి పుస్తకాలు, యూనిఫాం, బూట్లు అందాయి. దీర్ఘకాలికంగా గ్రామంలో నివసిస్తూ గుర్తింపు కార్డులు పొందిన ఎనిమిది కుటుంబాలకు కేపీ సారథి నగర్‌లో ఇళ్లస్థలాలు కేటాయించి, పక్కా ఇళ్లు మంజూరు చేశారు. ఎనిమిది కుటుంబాల వారు ప్రస్తుతం పక్కా ఇళ్ల నిర్మాణం చేపట్టారు. వలస జీవులకు ప్రతి నెలా ఇంటి వద్దే రేషన్ సరుకుల పంపిణీ చేస్తున్నారు. మరో ఐదుగురికి వ్యక్తిగత ప్రాతిపదికన స్థానికంగా ఆధార్‌కార్డులు అందించారు. వారికి రేషన్ కార్డులు మంజూరైతే ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లభిస్తుంది. అర్హులకు సంక్షేమ పథకాలు వర్తింప చేయాలనే ప్రభుత్వ మార్గదర్శకాలను ఇక్కడి అధికారులు సమర్థంగా అమలు చేస్తున్నారు. దీంతో వలస జీవుల మోముల్లో చిరునవ్వులు చిందుతున్నాయి.

ఇళ్ల స్థలం వచ్చింది



ఎంతో కాలంగా ఈ ప్రాంతంలో నివసిస్తున్నాం. గుర్తింపు కార్డులు ఇచ్చిన అధికారులు ఇళ్ల స్థలం కూడా కేటాయించారు. ప్రస్తుతం ఇంటి నిర్మాణ పనులు చేపడుతున్నాం. ఎన్నో ఏళ్ల కలయిన సొంతిల్లు త్వరలోనే సమకూరనుంది. మాలో కొందరికి గుర్తింపు కార్డులు, ఇళ్ల స్థలాలు రావాలి. వారికి కూడా వస్తే మా కుటుంబాల్లో పూర్తి ఆనందం నెలకొంటుంది.

- మేడా రమణ, పునాదిపాడు

పథకాలు అందుతున్నాయి



ప్రభుత్వం నుంచి అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయి. నెల నెలా రేషన్ సరుకులు ఇచ్చే వాహనం మా ఇళ్ల వద్దకే వచ్చి ఇస్తోంది. చెరువు కట్ట వద్ద నుంచి ఇద్దరు పిల్లలు రోజూ బడికి వెళ్లి చదువుకుంటున్నారు. నాకు ప్రభుత్వం ఇంటి స్థలం ఇచ్చింది. ఇంటి నిర్మాణం పునాదుల దశ దాటింది. త్వరత్వరగా ఇంటి పని పూర్తి చేసుకుని గృహ ప్రవేశం చేయాలి.

- జయంపు కన్నమ్మ, పునాదిపాడు

అర్హులందరికీ పథకాలు



అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలని ప్రభుత్వం నిర్దేశించింది. గుర్తింపు కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాలు అందిస్తున్నాం. కొందరికి స్థానిక గుర్తింపు కార్డులు లేవు. వాటి కోసం వారితో అర్జీలు పెట్టిస్తున్నాం. మ్యాపింగ్ సమయంలో స్థానికంగా ఉండకపోవటంతో సమస్యగా మారింది. సమస్యలను అధిగమించి పథకాలు అందేలా చూస్తాం.

- బి.వెంకటేశ్వరరావు, ఈఓ, పునాదిపాడు పంచాయతీ

కేడీసీసీ బ్యాంక్ నికర ఆదాయం రూ.42 కోట్లు

- రూ.10 వేల కోట్ల టర్నోవర్ సాధించిన బ్యాంక్
- బ్యాంక్ ఆడిట్ రిపోర్టులో ఏ-కేటగిరీ

చిలకలపూడి(మచిలీపట్నం): కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.42 కోట్ల నికర ఆదాయం సాధించిందని చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. రూ.10,150 కోట్ల వ్యాపారం చేసి దేశంలోనే అతి పెద్ద సహకార కేంద్ర బ్యాంకుల్లో ఐదో స్థానంలో నిలిచిందన్నారు. కేడీసీసీ బ్యాంక్ కేంద్ర కార్యాలయంలో శనివారం పాలకవర్గ సమావేశం జరిగింది. అనంతరం చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు విలేకరులతో మాట్లాడారు. గత ఏడాది బ్యాంక్ నికర ఆదాయం, కార్యకలాపాలకు కేంద్ర మంత్రి అమిత్‌షా నుంచి అవార్డు తీసుకున్నామని తెలిపారు.

త్వరితగతిన రుణాలు

కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు, విజయవాడ, నందిగామ, నూజివీడు, తిరువూరు ప్రాంతాల్లో డివిజనల్ క్రెడిట్ ప్రాసెసింగ్ సెంటర్ల (డీసీపీసీ)ను ఏర్పాటు చేసి ఆయా కేంద్రాల్లో త్వరితగతిన రుణాలు మంజూరు చేస్తున్నామని తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. ఇటీవల బ్యాంకు నిర్వహించిన ఆడిట్‌లో ఏ-కేటగిరీ క్లాసిఫికేషన్ వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తమ పాలకవర్గాన్ని నియమించిన అనంతరం 20 నెలల్లో రూ.3 వేల కోట్ల వ్యాపారం చేశామన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న కేడీసీసీబీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు

వాణిజ్య బ్యాంకులకు దీటుగా రుణాలు

వాణిజ్య బ్యాంకులకు దీటుగా రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు రుణాలు ఇస్తున్నామని పేర్కొన్నారు. గ్రామీణ రైతులు పిల్లలను విదేశీ విద్యకు పంపించేందుకు రూ.40 లక్షల వరకు రుణం ఇస్తున్నామని తెలిపారు. జగనన్న తోడు రుణాలు, టిడ్కో లబ్ధిదారులకు రూ.3 లక్షల వరకు రుణం సదుపాయం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో 57 బ్రాంచ్‌లు ఉండగా, 35 బ్రాంచ్‌లు సొంత భవనాల్లో ఏర్పాటయ్యాయన్నారు. మరో పది బ్రాంచ్‌లకు స్థలాలు సేకరించి, భవన నిర్మాణం చేస్తామని వివరించారు. కేడీసీసీ బ్యాంకు ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని జూలై ఎనిమిదో తేదీన రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని చైర్మన్ తెలిపారు. పాలకవర్గ సభ్యులు కొమ్మినేని రవిశంకర్, గడిదేశి పెదవెంకయ్య, ఎన్.కె.ఎస్.ప్రకాశరావు, గుమ్మడపు రవీంద్రరాణా, పడమట సుజాత, భూక్యా రాణి, బ్యాంక్ సీఈఓ ఎ.శ్యామ్ మనోహర్ పాల్గొన్నారు.

'జగనన్న విదేశీ విద్యా దీవెన'కు దరఖాస్తుల ఆహ్వానం

చిలకలపూడి(మచిలీపట్నం): వెనుకబడిన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ, ఈ-బీసీ, కాపు విద్యార్థినీ విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు జగనన్న విదేశీ విద్యా దీవెన పథకానికి దరఖాస్తు చేసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం ఇన్‌చార్జ్ అధికారి ఎ.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రుల సంవత్సర ఆదాయం రూ.8 లక్షల్లోపు ఉండాలని పేర్కొన్నారు. మే 31వ తేదీలోగా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, మరిన్ని వివరాలకు 08672-252653 ఫోన్ నంబరులో సంప్రదించాలని సూచించారు.



ఫుడ్ ఫెస్టివల్‌లో సందర్శకుల సందడి (ఇన్‌సెట్) సోడా కొడుతున్న ఎమ్మెల్యే వెలంపల్లి, చిత్రంలో మేయర్ భాగ్యలక్ష్మి, అవినాష్, వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్

నోరూరేలా రుచుల పండగ

భవానీపురం(విజయవాడపశ్చిమ): కృష్ణా నదీ తీరాన భవానీపురం పున్నమి ఘాట్‌లో కొలువుదీరిన ఫుడ్ ఫెస్టివల్ సరికొత్త రుచులను పరిచయం చేసింది. 'ఫ్లేవర్స్ ఆఫ్ ఇండియా' థీమ్‌తో విజయవాడ నగర పాలక సంస్థ ఏర్పాటు చేసిన ఈ ఫుడ్ ఫెస్టివల్‌లో నగరంలో ప్రసిద్ధి చెందిన నోవోటెల్, ఫార్చ్యూన్ మురళి పార్క్, స్వీట్ మేజిక్, డీవీ మేనర్ వంటి హోటళ్లు భాగస్వామ్యం వహించాయి. పంజాబీ, రాజస్థాన్, ఢిల్లీ, కేరళ తోపాటు రెండు తెలుగు రాష్ట్రాల సంప్రదాయ వంటకాలు ఆహార ప్రియులను మెప్పించాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. మాస్టర్ చెర్రి డ్రమ్స్ వాయించి అందరినీ ఆకట్టుకున్నాడు. ఫుడ్ ఫెస్టివల్ మే ఏడో తేదీ వరకు రోజూ సాయంత్రం ఐదు నుంచి రాత్రి 11 గంటల వరకు కొనసాగుతుంది. ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్, వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, స్థానిక కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధుడు మృతి

కృష్ణలంక(విజయవాడతూర్పు): ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ వృద్ధుడు మృతి చెందాడు. రామచంద్రనగర్‌లోని ఆచార్య రంగా వీధిలో నివాసం ఉంటున్న రాజపుత్ర రూప్‌సింగ్(80) శుక్రవారం బెంజిసర్కిల్‌లో రోడ్డు దాడుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొని తీవ్ర గాయాలపాలయ్యాడు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు.

ఏకలవ్య గురుకుల ప్రవేశానికి నేడు అర్హత పరీక్ష

- ఉమ్మడి జిల్లాలో రెండు పరీక్ష కేంద్రాలు
- ఆరో తరగతి ప్రవేశానికి...
- 7, 8, 9 తరగతుల్లో బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి పరీక్ష


ఉయ్యూరులోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల

కంకిపాడు: ఆంధ్రప్రదేశ్ ఏకలవ్య గురుకుల విద్యాలయాల్లో ప్రవేశానికి ఆదివారం అర్హత పరీక్ష నిర్వహించేందుకు గురుకుల విద్యాలయ సంస్థ ఏర్పాట్లు చేసింది. ఆరో తరగతిలో ప్రవేశానికి, 7, 8, 9 తరగతుల్లో బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి అర్హత పరీక్ష నిర్వహించనుంది.

ఉమ్మడి కృష్ణాజిల్లాలో రెండు పరీక్ష కేంద్రాలు

ఏకలవ్య గురుకుల విద్యాలయాలు జిల్లాలో లేవు. పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి, విశాఖ ఏజెన్సీ ప్రాంతాల్లో 28 వరకూ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో ఆరో తరగతిలో ప్రవేశానికి, 7, 8, 9 తరగతుల్లో బ్యాక్ లాగ్ సీట్ల భర్తీకి రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల మందికి పైగా విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరికి అర్హత పరీక్షలు నిర్వహించేందుకు గురుకుల విద్యాలయ సంస్థ చర్యలు తీసుకుంది. ఏకలవ్య విద్యాలయాలు లేని జిల్లాల్లో ఎస్టీలకు ఏకలవ్య పాఠశాలల్లో చేరేందుకు అవసరమైన అర్హత పరీక్షను నిర్వహించేందుకు స్థానికంగా ఉన్న గిరిజన సంక్షేమ పాఠశాలలను గుర్తించింది. దీనిలో భాగంగా కృష్ణాజిల్లాలోని ఉయ్యూరు, ఎన్టీఆర్ జిల్లాలోని కొండపల్లిలో గల గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాలను పరీక్ష కేంద్రాలుగా ఎంపిక చేసింది. ఉయ్యూరులో 25 మంది, కొండపల్లిలో 65 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.

పకడ్బందీగా పరీక్షలు



ఆరో తరగతి, 7, 8, 9 తరగతుల్లో ఖాళీ సీట్ల భర్తీకి అర్హత పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేశాం. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ పరీక్ష కొనసాగుతుంది.

–కందాల కృష్ణమోహన్,
ప్రిన్సిపాల్, చీఫ్ సూపరింటెండెంట్, ఉయ్యూరు

మతిస్థిమితం లేని మహిళపై లైంగికదాడికి యత్నం

- విజయవాడ జీజీహెచ్‌లో నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతంలో ఘటన
- అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది, ప్రయివేటు అంబులెన్స్ డ్రైవర్లు

లబ్బీపేట(విజయవాడతూర్పు): మద్యం మత్తులో ఉన్న ఓ వ్యక్తి మతిస్థిమితం లేని మహిళ (20)పై లైంగిక దాడికి యత్నించగా సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేటు అంబులెన్స్ డ్రైవర్లు అప్రమత్తమై నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో జనసంచారం లేని ప్రదేశంలో శుక్రవారం అర్ధరాత్రి 12 గంటలకు జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం.. కృష్ణాజిల్లా మచిలీపట్నంకు చెందిన మతిస్థిమితం లేని మహిళ రైళ్లలో యాచన చేస్తూ ఉంటుందని తెలిసింది. రెండు రోజులుగా ప్రభుత్వాస్పత్రి పరిసర ప్రాంతాల్లో తిరుగుతోంది. గుంటూరు జిల్లా పెద వడ్లపూడికి చెందిన కె.చంద్రశేఖరరావు(40) తాపీ పనులు చేస్తూ, రాత్రివేళ షెల్టర్స్‌లో పడుకుంటాడు. రెండు రోజుల కిందట కాలికి దెబ్బ తగలడంతో వైద్య పరీక్షల కోసం ప్రభుత్వాస్పత్రికి వచ్చి అక్కడే తిరుగుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి మద్యం తాగిన చంద్రశేఖరరావు ఆస్పత్రి మెయిన్ గేటు బయట తిరుగుతున్న మతిస్థిమితం లేని మహిళను గుర్తించాడు. ఆమెను అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఆస్పత్రి ఆవరణలో నిర్మానుష్యంగా ఉన్న (కాంపౌండ్‌వాల్ పక్కన ఆక్సిజన్ ట్యాంక్‌ల వెనుక ఖాళీ స్థలం) ప్రాంతానికి తీసుకెళ్లాడు. వారు అటుగా వెళ్లడం గమనించిన సెక్యూరిటీ సిబ్బంది, అంబులెన్స్ డ్రైవర్లు వెనుక వెంబడించారు. చీకట్లోకి తీసుకెళ్లి లైంగిక దాడికి యత్నిస్తుండగా నిందితుడిని పట్టుకున్నారు. అనంతరం వారిద్దరినీ తీసుకెళ్లి అవుట్‌పోస్టులో ఉన్న పోలీసులకు అప్పగించారు. వారు నిందితుడిని మాచవరం పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. బాధిత మహిళకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆమె ఇచ్చిన నంబరుకు ఫోన్ చేయగా, బంధువులు స్పందించలేదని ఆస్పత్రి అధికారులు, పోలీసులు చెబుతున్నారు.

22 కిలోల గంజాయి స్వాధీనం

మైలవరం: గంజాయి అక్రమ రవాణా చేస్తున్న కొండా రమేష్, సిలారపు అజయ్‌లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 22 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ అజిత వేజెండ్ల తెలిపారు. మైలవరం పోలీస్ స్టేషన్‌లో శనివారం విలేకరుల సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ ఇప్పటి వరకు 50 మంది గంజాయి రవాణాదారులను అరెస్టు చేశామని చెప్పారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTO MOBILE

■ సాయిచందు Cars అన్ని రకాల Used Cars కొనబడును, అమ్మబడును. డైరెక్ట్ డీల్స్ on కమీషన్ బేసిస్. చందు ✆ 98498 16059, 72077 86789

EDUCATION

■ ఉచిత హిందీ తరగతులు, విజయవాడ ఐరన్ & హార్డ్‌వేర్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రాథమిక, మాధ్యమిక, రాష్ట్రభాష, ప్రవేశిక, విశారద (పూర్వార్ధ), విశారద (ఉత్తరార్ధ), ప్రవీణ (పూర్వార్ధ), ప్రవీణ (ఉత్తరార్ధ) కోర్సులు క్లాసులు ప్రారంభం. 4-5-23, ఉ॥ 7-00 to 8-00 గం॥. సంప్ర : జై కిసాన్ స్టీల్ కంపెనీ, EM ప్రైమరీ & హైస్కూలు, మెయిన్‌రోడ్, సామరంగం చౌక్, వన్‌టౌన్, VJA ✆ 92473 21443, 0866-2422755

■ శ్రీనివాస ట్యుటోరియల్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940

■ AIIMSలో Staff Nurses ఉద్యోగాలకు కోచింగ్ బ్యాచ్ ప్రారంభం 01-05-2023, మెటీరియల్ కూడా ఇవ్వబడును. ప్రగతి స్కూల్ ఆఫ్ నర్సింగ్, పటమటలంక, Opp. D.Mart Vijayawada ✆ 90103 49334, 94934 37885

■ Caliber Education' Online English Communication Skills classes for all age groups. For details Contact 9390006358.

MUSIC INSTITUTE

■ లాశ్ మ్యూజిక్ ఇన్‌స్టిట్యూట్ : సమ్మర్ స్పెషల్ క్లాసులు గిటార్, కీబోర్డు, జాజ్, రిథమ్ పాడ్, కాంగో డ్రమ్స్, ఓకల్ మొ॥ నేర్పబడును ✆ 93921 13553

HOME TUITIONS

■ ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్: LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech, CA-CPT, BITSAT ఆల్ ట్యూటర్స్ కావాలన్నా సంప్ర॥ VJA ✆ 92900 05677, 74165 35749

COACHING

■ KR's Academy: Inter Betterment/ Supply coaching by 20 yrs exp in Maths, Phy, Che, San & Eng subjects. Mogalrajpuram, VJA ✆ 98485 58159, 70933 57265

DISTANCE EDUCATION

■ ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.A., M.Com, M.Sc., MBA, MCA అడ్మిషన్లు జరుగుచున్నవి. భవ్య అకాడమి (Since : 2001) అదర్‌స్టడీ సెంటర్ ✆ 80747 27692

SPOKEN HINDI / ENGLISH

■ Learn Online / Offline Spoken Hindi / English & French within 30 days. 100% Guarantee for all ages. Free Demo. Cont ✆ 98495 42456

DANCE CLASSES

■ సమ్మర్ క్యాంప్ : యంగ్‌స్టార్స్ డాన్స్ ఇనిస్టిట్యూట్ ఎ.పి. : ఏ వయస్సు వారికైనా ఆల్ వెస్ట్రన్ డాన్స్, జుంబా, పిల్లలకు డాన్స్, ఏరోబిక్స్ నేర్పించబడును ✆ 98850 84443

REAL ESTATE

■ కానూరు, పోరంకి, తాడిగడప, పెనమలూరు గంగూరు, ఈడుపుగల్లు, కంకిపాడు, జనచైతన్య, రాఘవ, లింగమనేని ఇతర వెంచర్‌లలో ప్లాట్లు అ॥కొ॥ 9347868747, 9345289999

FLAT FOR SALE

■ బందరురోడ్డు, ప్రైమ్ హాస్పిటల్ వెనుక, వరలక్ష్మీ పురంలో న్యూ 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. కానూరు నవత రోడ్డు, వినాయక్ నగర్‌లో న్యూ 3 BHK డీలక్స్ ఫ్లాట్స్ బ్యాంక్ లోన్ సౌకర్యం ✆ 94407 70992, 63006 61266

■ విజయవాడ, భవానీపురం, జోజినగర్, కరెంటు ఆఫీసు దగ్గర, తూర్పు ఫేసింగ్‌లో 3 BHK Flat, 2128 చ॥అ॥ (వీరి వాటా 74 చ॥గ॥) కార్ పార్కింగ్‌తో అమ్మకానికి కలదు ✆ 88850 66147, 70323 31399

■ 2 BHK Flat No. 144, North East, False Ceiling & Cupboards at Lotus Towers, Mogalrajpuram, VJA ✆ 99890 23767, 99854 44528

■ LIC కాలనీ, జయప్రకాష్ నగర్ 'O' లైన్ 4 BHK ఫ్లాట్స్ 2600 S.ft. తో గృహప్రవేశానికి సిద్ధంగా వున్నవి అమ్మకానికి కలవు. రెడీ టు ఆక్యుపై ✆ 90305 06249

■ న్యూ 2 BHK & 3 BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా విజయవాడ ఆయుష్ హాస్పిటల్ దగ్గర, శ్రీ కనకదుర్గ నగర్ కాలనీ నందు కలవు. సంప్ర : PVR Constructions ✆ 97034 19192

■ మహానాడు రోడ్, గణేష్‌నగర్ కాలనీ, 1వరోడ్డులో ఫ్లోర్‌కి 1 చొప్పున 3 BHK; అంబాపురం 5వ రోడ్డులో 2 BHK; మారుతీ నగర్, ప్రకాశరావు వీధిలో 4 BHK; పైపులరోడ్డులో గ్రౌండ్ & ఫస్ట్‌ఫ్లోర్ కమర్షియల్ బిల్డింగ్ (102 చ॥గ॥) అమ్మకం ✆ 94403 20398, 93943 24991, 92945 61111

■ గన్నవరం : 8వ ఫ్లోర్ 3 BHK ఫ్లాట్ అమ్మబడును. (2000 S.ft) ✆ 76748 19123 (కిరణ్ బిల్డర్), 91218 51768

■ New 2 BHK Flats for Sale. 1160 Sft, East Facing Flats, SBI Loan, Gowri Shankar Nagar, Ballemvari St., Ramavarappadu, Vijayawada. ✆ 96767 13916

■ లోటస్ ల్యాండ్ మార్క్ సెక్టార్ 4లో పడమర ఫేసింగ్‌తో ఫ్లోర్‌కి ఒకటి చొప్పున 3BHK ఫ్లాట్ అమ్మకం. (2000sft) ✆ 93953 01959, 93943 24991, 97007 76672

■ VJA కేదారేశ్వరిపేట 8వలైనులో 2BHK తూర్పు ఫేస్ ఫ్లాట్ కారు పార్కింగ్, గ్యాస్ పైపులైన్, లిఫ్ట్, జనరేటర్ సౌకర్యంతో అమ్మకము. ✆ 88976 36519

■ సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, మారుతీ కార్ల షోరూం వెనుక, షిర్డీ సాయి హైట్స్‌లో గృహప్రవేశానికి సిద్ధంగా ఫుల్లీ ఫర్నిష్డ్ 3 BHK ఫ్లాట్స్ (1430 చ.అ) లోన్ సౌకర్యంతో అమ్మకం. ✆ 98492 42413

■ 2&3 BHK READY TO OCCPY Premium Flats for Sale at Vijaya Meadows, Gannavaram, Very Near to HCL. 9494530066.

■ 4 BHK Fully Loaded Luxury Flats for Sale Gurunanak Colony, Behind Ushodaya, Vijayawada. Cont: 6303751835.

■ 2 BHK ఫ్లాట్ (అపార్టుమెంట్) అమ్మకానికి కలదు. తాడిగడప, టీచర్స్ కాలనీ, వివరాలు కొరకు ✆ 9966190153, 950 SFT కార్ పార్కింగ్, Lift కలదు.

■ శివపార్వతి ప్రెస్టేజ్ ఎస్టేట్స్ పంటకాలువ రోడ్డు ఆనుకొని తులసీనగర్‌లో 2000, 2200 Sft గల East & North ఫేస్ Land Owner ఫ్లాట్స్ అమ్మబడును. ✆ 94908 72459

■ కానూరు ఓల్డ్ ఏజ్ హోమ్ దగ్గర శ్రీనివాసము అపార్టుమెంట్ నందు 40L బడ్జెట్‌లో 3BHK (2మాత్రమే) ఫుల్లీ ఫర్నిష్డ్ డీలక్స్ ఫ్లాట్స్, కార్ పార్కింగ్ సహా గృహప్రవేశమునకు సిద్ధముగా కలవు. 8977939669.

HOUSE FOR SALE

■ సింగ్‌నగర్, అమరావతి కాలనీ 1వ లైను లో 80 గ॥లో G+1 ఇండిపెండెంట్ హౌస్ లు (తూర్పు ఫేస్) అమ్మకానికి కలవు. రేటు : 80 లక్షలు ✆ 90321 13339

■ విజయవాడలో Novotel హోటల్ దగ్గర, నెలకు 1.5 లక్షలు అద్దెలు వచ్చు 311 చ॥గ॥ల G+3 బిల్డింగ్ అన్ని సౌ॥లతో వున్నది అమ్మకం ✆ 98481 29345

LAND FOR SALE

■ బందరు రోడ్డు గోశాల సెంటర్ హైవేకి దగ్గరలో ఇళ్ళమధ్య 33 అ॥ సిమెంట్ రోడ్ 480 చ॥గ॥ (10 సెంట్లు) ఇంటి స్థలము తూర్పుఫేస్ మొత్తంగా / విడిగా అమ్మకం. ✆ 84808 99999

BUILDING FOR SALE

■ విజయవాడ క్రొత్త బైపాస్ దగ్గరలో, రోజుకి రూ 8,000 అద్దె వచ్చే బిల్డింగ్ అమ్మకము. కానూరులో 227 చ.గ. & ఎయిర్‌పోర్ట్ దగ్గరలో, 454చ.గ. స్థలాలు అమ్మకము. 9846207177

■ విజయవాడ సిటీ, పటమట ఏరియాలో మీ-సేవ ఎదురు గల చ.గ.165లు గల కమర్షియల్ కాంప్లెక్స్, 2 ఫ్లోర్స్ అమ్మబడును. సంప్ర: 98482 63836

PLOT FOR SALE

■ మైలవరం దగ్గరలో ఉడా లే-అవుట్‌లో 147 చ॥గ॥ ప్లాట్లు శ్రీగంధం చెట్లతో అమ్మకం. 40 అ॥ రోడ్డు, సంవత్సరానికి రెంట్ & చెట్ల మీద ఆదాయం కలదు ✆ 96030 66789

■ VJA, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. గన్నవరం, బందరు రోడ్డు, కంచికచర్ల దగ్గర శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,800/-, నుండి 17,500. సంప్ర : ✆ 89773 06689

■ గొల్లపూడి 1 సెంటర్, హైవేకి దగ్గరలో 260 చ॥గ॥ ఖాళీస్థలము ఇండ్లు, అపార్ట్‌మెంట్స్ మధ్య అఫీషియల్ క్లాస్ ఏరియాలో క్లియర్ టైటిల్స్‌తో అమ్మకం ✆ 94924 33953

■ కంకిపాడు మండలం, ఉప్పులూరు గ్రామంలో ఇండ్ల మధ్యలో 3 సెంట్లు స్థలము తూర్పు ఫేసింగ్‌తో అమ్మకం. సంప్ర॥ ✆ 93465 29209, 99481 68080

■ గోశాలలో సెంటు 4,50,000/-, వణుకూరులో 3,00,000/-, వణుకూరులో 20 సెంట్లు 2,50,000/-, గంగూరులో 20 సెంట్లు 2,00,000/- లలో ప్లాట్లు కలవు. ఫోన్ : 93921 20399

■ లయోలా కాలేజ్ Opp 400గ, కామినేని హాస్పిటల్ రోడ్‌లో 350గ, సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్ దగ్గరలో 390గ, పోరంకి 200గ, గంగూరు 400, 1100గ, గోశాల 227గ, కంకిపాడు 200గ, సేల్ ✆ 83329 96699

■ "లోకాస్ట్ వెంచర్" విజయవాడకు దగ్గర్లో హైవేకి, రోడ్డుకు,ఇళ్ళకు ఆనుకొని 100 గ॥లో శ్రీగంధం, మహాగని మొక్కలతో అధిక ఆదాయం. 2 సం॥పెరిగిన శ్రీగంధం మొక్కలు కలవు. రిజి ఫ్రీ. 62811 23034

■ "లోకాస్ట్ వెంచర్ రిజి ఫ్రీ" విజయవాడకు దగ్గర మల్లవల్లి ఇండస్ట్రీయల్ జోన్‌లో 50 ఎ॥ల తారు రోడ్డుకు 30 అ॥ల రోడ్డు కరెంటు వాటర్ కాంపౌండ్ వాల్‌లో ఇల్లు కట్టుకొనుటకు 88018 03689

■ విజయవాడ, కృష్ణలంక, సత్యనారాయణ నగర్, 3వ లైనులో 220 చ॥గ॥ స్థలం తూర్పు ఫేస్ 42 x 48 కొలతలు గల స్థలం అమ్మకానికి కలదు. ✆ 70138 30639

■ Iconic Infra (HYD) విజయవాడ హైవే @ చౌటుప్పల్ RRR దగ్గరలో HMDA లేఅవుట్ & సాగర్ హైవే ఫేసింగ్ యాదారం DTCP ప్లాట్లు Nr. ఫార్మా సిటీ. ఫోన్ : 9154102388

■ HMDA Final Approved Residential premium villa & Villa plots luxury bank approved gated community, entire Layout compound wall. 100 feet road facing with all amenities on Tellapur to Shankarpally main road, near Financial District, Hyderabad. Plot sizes 183 to 600 sq yards. Ph: 9948082907/8, 8886770068 WhatsApp/SMS only

■ VJA మధురానగర్ బ్రిడ్జి దగ్గరలో Trendset దగ్గర గడ్డివారిబేలు 3వ లైన్‌లో ప్లాట్ నం. 14, 186చ.గ. (30X54) E/F 33' రోడ్, నో బ్రోకర్స్ : ఫోన్ : 9818241116

■ 180 & 550 గజాలు వెస్ట్ ఫేస్ 13800/- గజం, SBI సెంటర్‌కి 18.మీ. దూరంలో వికాస్ కాలేజి రోడ్ నున్న, విజయవాడ. సంప్ర.: 8971062957, 7670940371.

■ విజయవాడ-కొండపల్లి దగ్గర చెవుటూరు మెయిన్ రోడ్‌కు దగ్గరలో, ఇండ్ల మధ్య ప్లాట్లు అమ్మకమునకు కలవు. 100చ.గ రూ.5లక్షలకే 200 చ.గ. రూ.10లక్షలకే సంప్ర॥ 9573029663

AGRI LAND FOR SALE

■ బాపట్లజిల్లా, కోరిశపాడు (మం.), బైవాలరావూరు గ్రామంలోని యక8-81సెంట్లు వ్యవసాయ భూమి (పొలము) (Agri - Land) అమ్మబడును. సంప్ర॥ ✆ 97047 96098, 89088 62323.

COMPLEX FOR SALE

■ విజయవాడ, గవర్నర్‌పేట, అన్నపూర్ణ థియేటర్ బ్యాక్‌సైడ్, NTR కాంప్లెక్స్ ఎదురు రోడ్లో 186 గం॥ ఈస్ట్‌ఫేస్, G+3 కమర్షియల్ కాంప్లెక్స్, న్యూ బిల్డింగ్ మొత్తంగా లేదా 1,2,3 ఫ్లోర్‌వైజ్‌గా గాని అమ్మబడును ✆ 98663 55572

LEASE / SALE

■ కృష్ణలంక నటేశ దగ్గర 5184 Sft. G+3 ఫ్లోర్ న్యూ కమర్షియల్ బిల్డింగ్ (each ఫ్లోర్ 1296 S.ft) కార్ పార్కింగ్, లిఫ్ట్‌తో లీజు లేదా అమ్మకమునకు కలదు ✆ 98856 92302

■ విజయవాడ, గురునానక్ కాలనీ నందు అన్ని వసతులతో కూడిన Restaurant Leaseకి కలదు. సంప్ర : ✆ 77998 87769, 99484 94666

TO-LET

■ To-let Office / Godown 2000 Sft. Ground Floor 2500 S.ft. Ground Floor In Labbipet Vijayawada. Contact : ✆ 98853 68576

■ గొల్లపూడి, అయ్యప్ప స్వామి గుడి దగ్గర, రావూరి టవర్స్ వెనుక, కందుల అనుమాయమ్మ వీధిలో, H.No. 4-34/2, లక్ష్మీ దుర్గ నిలయంలో అన్ని ఆధునిక సౌకర్యాలతో 3 బెడ్ రూంలు- 3 Portions. 2 బెడ్ రూంలు - 1 Portion అద్దెకు ఇవ్వబడును. Please Contact: 9989397979, 9848010941

■ VJA, సింగ్ నగర్, బిగ్ స్కూల్ దగ్గర, 2 ఫ్లోర్, 2 B/R ఇల్లు అద్దెకు కలదు. ఫోన్ : 9440609644

TO-LET COMMERCIAL

■ విజయవాడ, భవానీపురం, జోజినగర్ కరెంటు ఆఫీసు రోడ్‌లో సాయిగ్రాండ్ ఇన్ హోటల్ దగ్గర ఫస్ట్ ఫ్లోర్‌లో 2128 చ॥అ॥ స్థలము కమర్షియల్ ఆఫీసులకు అద్దెకు కలదు. సంప్రదించండి ✆ 88850 66147, 70323 31399

BUILDING & CONSTRUCTIONS

■ తక్కువ ఖర్చు, పూర్తి క్వాలిటీతో మీ ఇల్లు మరియు ఇతర ఏ కట్టడాలలైన కాంట్రాక్ట్ పద్ధతిలో కట్టబడును. సంప్ర : PVR Constructions ✆ 77805 69091

■ ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి గ్రావెల్, సిమెంట్, ఐరన్, ఇటుక, ఇసుక మెటీరియల్స్ సప్లయి చేయుటకు డీలర్స్ & డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. 5సం॥ పాటు కాంట్రాక్ట్. 8500348983

SERVICES

BUSINESS OFFER

■ అద్భుత వ్యాపార అవకాశం గ్యాస్ ప్రమాదాలను అరికట్టే సేఫ్టీ డివైస్ ప్రమోట్ చేస్తూ రో॥ 5000/- వరకు సంపాదించే అవకాశం, ఏరియా వైజ్ ఫ్రాంఛైజీలకై సంప్ర: 9100 582 959

■ ఆరోగ్యంతో పాటు అధిక రాబడి పెట్టుబడి -రూ.1,00,000/- మీకు నెలవారీ రూ.8,000/- ఒక సంవత్సరం పొందండి. గృహిణులు, నిరుద్యోగులు,విద్యార్థులకు, 8885999038.

ENGINEERS & ARCHITECTS

■ JS Architects, Vijayawada. ఆర్కిటెక్చరల్ ప్లాన్స్, ప్లాన్ అప్రూవల్స్, ఇంటీరియల్ డిజైనింగ్, కన్‌స్ట్రక్షన్స్ & ఎస్టిమేషన్స్‌కు సంప్ర ✆ 9963223379.

FURNITURE

■ సిటీ ఫర్నిచర్స్: 6 1/2 బీరువా 6,500/-కే, 6x4 మంచం+పరుపుతో 6000/-కే, డైనింగ్ టేబుల్ + 4 కుర్చీలు 7,500/-కే, 4x2 ఆఫీస్ టేబుల్ 3,500/-కే, 6x3 ఐరన్ రాక్ 1500/-కే, డ్రస్సింగ్ టేబుల్ స్టూల్‌తో 2,500/-కే. హోటల్ ఐలాపురం స్టార్ ఎదురు, లాల్ మ్యూజిక్స్ ప్రక్కన, రామారావు వీధి, గాంధీనగర్, విజయవాడ. ✆ 99661 09136

హస్త సాముద్రికం

■ హస్త సాముద్రికము(హ్యాండ్ రీడింగ్) ప్రశ్నాశాస్త్రము-గృహవాస్తు నాకు సాధ్యమైనంతవరకు చెప్పగలను. అప్పికట్ల వెంకటేశ్వరరావు సిద్ధాంతి చినరావూరు పార్కు వద్ద, తెనాలి. 9441452404

PEST CONTROL

■ Dr. Pest Management Solutions చెదల నివారణలో అనుభవం కలిగిన సంస్థ. ఏలూరు రోడ్డు, కొత్తవంతెన సెంటర్, విజయవాడ. సంప్ర॥ ✆ 99480 93509, 92917 01348

WANTED

■ Wanted Accountant (Graduate with Tally Package) with commercial knowledge and 4 to 5 years experience. Contact : ✆ 92484 44500 or 98482 78611

■ విజయవాడ, మధురానగర్‌లో లాయర్ గారి ఆఫీసులో పనిచేయుటకు M.S. Office & Excel వచ్చిన టైపిస్ట్ కావలెను ✆ 88857 57555

■ Qualified & English Fluency Teacher for All subjects both Primary & Higher. Spoken English, Drawing & P.E.T. S.T.R.E.M. High School, VJA-1 ✆ 92926 59508

■ Req : Qual Teachers to Teach Lower Classes, Eng, Sci, Maths, F/T, 7th to 10th P.S., Social, Hindi, P/T, Sri Satya Sai (EM) School, Yanamala Kuduru, VJA ✆ 99498 93883

■ విజయవాడలోని ఆఫీస్ నందు అనుభవం లేని / 2 సం॥రాలు అనుభవం ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. అనుభవాన్ని బట్టి జీతము ఇవ్వబడును. ✆ 70361 73015

■ విజయవాడలో ఇంట్లో ఉండి ఇంటి పనిచేయుటకు ఆడ మనిషి మరియు కారుడ్రైవర్ కావలెను. సంప్రదించండి ✆ 94416 78105

■ ప్రముఖ ఆఫీస్ నందు పనిచేయుటకు DTP ఆపరేటర్ అర్జంట్‌గా కావలెను. మీ బయోడేటాను Forward చేయండి ✆ 90103 49334

■ ITI / Diploma / B.Tech అభ్యర్థులు ఫీల్డ్ వర్క్ కొరకు మరియు M.Sc., / B.Ed. (Female) ట్రైనింగ్ ఇవ్వడానికి మా సంస్థ కొరకు కావలెను ✆ 93468 61639

■ Walk-in-interview: రిసెప్షనిస్ట్, PRO's, బ్లడ్‌బ్యాంక్ టెక్నీషియన్స్ (Q: D.MLT, B.Sc MLT) సంప్ర: విజయశ్రీ బ్లడ్‌బ్యాంక్, ఏలూరు రోడ్, విజయవాడ. ✆ 90100 95999

■ VJA, ప్రముఖ సిమెంట్ కంపెనీలో లారీలు సూపర్‌వైజ్ చేయుటకు ఇంటర్, డిగ్రీ చదివిన అనుభవము గల / రిటైర్డ్ పోలీస్ ఉద్యోగస్తులు సూపర్‌వైజర్స్‌గా కావలెను ✆ 92464 75133, 92464 99660

■ ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30 సం॥లోపు, హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 83329 45498

■ ప్రముఖ ఆఫీసులో వర్క్ చేయుటకు Female అటెండర్ మరియు టెలికాలర్స్ కావలెను. Qul: 10th, జీతం: అర్హతనుబట్టి. సంప్ర: ✆ 99487 09041, 94944 96314.

■ Wanted Engineers & Computer Graduates for Reputed Company in Vijayawada. ✆ 6300559029. Send resume to hydsalesak1@gmail.com

■ షాపులో పనిచేయుటకు లేడీ స్టాఫ్ కావలెను & అనుభవం ఉన్న లేడీ DTP ఆపరేటర్స్ కావలెను. సంప్రదించండి ✆ 9948 234 934, 9494 183 434

■ విజయవాడ కానూరులో గల అకాడమీకి లేడీ టెలీకాలర్స్ కావలెను. హాస్టల్ వసతి కలదు. జీతం: 10,000/- + ఇన్సెంటివ్స్. ✆ 90308 24347, 81068 64347

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, లోడ్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30 సం.లోపు జీ: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646

■ Wanted Cashier / Supervisor with Computer Accounting knowledge (Rs. 11,000/- + Food + Common accommodation) & Chapati, Pulka, Parota, North Indian Curries Master (Rs. 25,000/- + Food + Common accommodation) to work in Hotel at Ibrahimpatnam. ✆ 92992 51799

■ IOCL పెట్రోల్ బంకునందు 8 గం॥ల పనిచేయుటకు స్త్రీ/పు॥లు అనుభవం గల సేల్స్ పర్సన్ కావలెను. పైలెట్ సర్వీసుస్టేషన్, MG Road, G.Pet, VJA-2. ✆ 94412 49912, 92463 75420

■ Wanted Teacher to teach 1) English upto 10th Class 2) English/Social upto 7th class 3) All subjects for Primary Classes. 4) Pre Primery Teachers Ayas, & Watch Man also. Eligible candidates can attend interview cum demo with originals. Futurepath EM High School, II Lane, Kedareswarapet, Vijayawada-3 ✆ 0866- 2537302

■ మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను. ఫ్లాట్ ప్యాకేజింగ్స్, ప్రింటింగ్ బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. సంప్ర: 96001 39781, 90004 04285, 94900 98452

■ విజయవాడ సిటీలో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ & ఫీల్డ్ ఆఫీసర్ అర్జంటుగా కావలెను. డ్యూటీ : 8, 12 గం॥ ✆ 90147 95639, 73965 52767

■ స్త్రీ/పు ఏజెంట్స్ బ్రాంచిలు చేయువారు కావలెను జీ com. 15 రో అన్ని కులముల వారికి తగినసంబంధములు కుదిర్చిగల అతిపెద్ద సంస్థ Rohini VJA -3 ✆ 90006 11344 W, 94904 16355 W

■ సౌత్ ఇండియా వంటకాల చేయుటకు కృష్ణాజిల్లా 'CHEF'లు Vizagలో పని చేయుటకు కావలెను. అసిస్టెంటులు కావలెను. చైనీస్, తందూరి సౌత్ ఇండియా వంటకాల 'CHEF' కావలెను. ✆ 92472 56007

■ Wanted All Subjects Teachers with Good Communication Skills. Indira Nayak Nagar Singhnagar, Vja - 15 ✆ 96664 28234, 96496 49878

■ ఇంటివద్దనే ఉండి పనిచేయుటకు ఆడ పనివారు, వంట మనిషి, అటెండర్ మరియు ఇన్‌ఛార్జి కావలెను. వసతి కలదు. నో మీడియేటర్స్ ✆ 97312 63023, 96664 04069

■ కండ్రిక, రామవరప్పాడు ఏరియాలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ✆ 12 Hrs 12,000/- Q : 10th (P/F), age 50 below ✆ 97034 65118

■ తాడేపల్లిలో సెంచూరియన్ యూనివర్సిటీకై డ్రైవర్లు కావలెను. డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డుతో సంప్రదించగలరు. ✆ +91 88863 74941

■ విజయవాడలోని ప్రముఖ ఆటో మొబైల్ షాపులో పని చేయుటకు హెల్పర్స్ కావలెను. Male & Female. సంప్రదించండి. ✆ 97012 00500

■ ప్రముఖ ఆఫీసు నందు 10th / Inter P/F ఆఫీస్ బాయ్ & డిగ్రీ, Computer Knowledge Front Office Lady & డ్రైవర్స్, క్లీనింగ్ ఆయాలు కావలెను. ✆ 74163 84157

■ తెలుగు మ్యారేజ్ బ్యూరోలో విజయవాడ, గుడివాడ బ్రాంచ్‌లకు డిగ్రీ చదివి కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన మహిళా అభ్యర్థులు కావలెను. ✆ 99896 61166, 96420 81222

■ రామవరప్పాడు, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ నందు పనిచేయుటకు ITI /10th / Inter చదివిన పంపు బాయ్స్, గర్ల్స్ ఫుల్ / పార్ట్ టైం కావలెను. ✆ 91001 13044, 81421 66992

■ విదేశాలలో ఉద్యోగాల కొరకు Learnet Skills Limited వారిచే ఉచిత శిక్షణ + ఉపాధి (UAE) Job Role : Electrical & Nursing, అర్హత : 10th, Inter, ITI, Diploma, Degree, GNM, B.Sc., Nursing, Experience : 2 Years. అడ్రస్: కానూరు, విజయవాడ.✆ 97047 97646

■ Wanted only Female Telecallers in Vijayawada. Qlf: Int/Deg Sal: 15000 to 20,000, Office Timings: 9.30 AM to 6 PM Ph: 99080 98305

■ ఫ్రాంచైజ్ ఆఫర్ (పెట్టుబడి లేదు) మా సంస్థను మీ జిల్లాలో అభివృద్ధి చేయగలవారు కావలెను. Mega Group Man Power & Security. 7032610569, 7093125169.

■ విజయవాడలోని రామచంద్ర బ్రదర్స్ ఫర్నిచర్ షోరూంలో సేల్స్ ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేయుటకు అభ్యర్థులు కావలెను, ఆసక్తి గలవారు ది.30.04.2023 ఆదివారము మధ్యాహ్నం 3గం.లకు రామవరప్పాడు రింగు వద్ద గల బ్రాంచిలో రెజ్యూమ్‌తో హాజరు కావలయును. సంప్రదించండి : 9848821774

■ VJA: రియల్‌ఎస్టేట్ మార్కెటింగ్ చేయుటకు రిటైర్డ్ జెంటిల్ మెన్స్, నిరుద్యోగ యువతీ /యువకులు కావలెను.జీతం+కమీషన్ పద్ధతి. మీ ఆర్థిక సమస్యలను అధిగమించే ఏకైక ప్లాట్‌ఫామ్ రియల్‌ఎస్టేట్. సంప్ర॥ 8890087605

■ ప్రార్థన టీవీ ఛానల్ విజయవాడలో పనిచేయుటకు మార్కెటింగ్ ఆఫీసర్స్, కంప్యూటర్ అనుభవం కలిగిన M/F వీడియో ఎడిటర్స్, కెమెరామెన్ వెంటనే కావలెను. అ॥ ఇంటర్/డిగ్రీ, జీ॥ 10-15వేలు. 7386501875

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోర్టల్ వర్క్‌పై ఆర్డర్లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం : 15000 + ఇన్సెంటివ్స్. ఫ్రీ బుకింగ్ కొరకు 8841871684

■ Required Female Customer Relationship Executives with good convincing power. Q: 12th /p Sal: 12K, Ph: 9985678958

■ శ్రీపాండురంగ మెగా ఐస్‌క్రీమ్ పార్లర్ (జ్యూస్ షాపు)లో ప.గో. జిల్లా, పాలకొల్లు టౌన్‌లో పనిచేయుటకు హెల్పర్స్ యువకులు(చదువులేకున్నా సరే) కావలెను జీతం,వసతి+భోజనం+టిఫిన్+టీ ఫ్రీ.9346621376

■ హైదరాబాద్ నందు క్రిస్టియన్ హోంకేర్ సర్వీస్‌లో వృద్ధులను, పేషెంట్లను చూసుకోవటానికి M/F ఆయాలు కావలెను. మంచి జీతం, వసతి, భోజనం. ఫోన్ : 9090777509, 8077030288

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను.ఫ్రీ వసతి + భోజనం. జీ. 16K-18K. విజయవాడ ఫోన్ 9640528899 / 9640648899

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, లేడీ సూపర్‌వైజర్స్ ఆయాలు, భార్యా భర్తలు కావలెను. ఫోన్ 9391036931, 9246585901

■ మా కంపెనీ నందు మీ ఇంటి వద్ద నుండి పనిచేయుటకు పార్ట్‌టైం/ ఫుల్ టైం టెలికాలర్స్ మరియు టీం లీడర్స్ వెంటనే కావలెను. జీతం: 18,000 నుండి 18,000. అర్హత.10th+పాస్. 9058200742, 8888821383

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP, Dr., Q: 5th - డిగ్రీ, 10-30 వేలు జీతం, భో+వం ఫ్రీ, Hyd. Ph: 7995984445

■ విజయవాడలో ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ ఆఫీస్‌లో పనిచేయుటకు రికవరీ ఆఫీసర్స్ (జీతం: 15,000), రిసెప్షనిస్ట్ జీతం: (8 వేలు to 10 వేలు) కావలెను. ✆ : 93969 99669

■ రిలయన్స్ వేర్ హౌస్‌లో కంకిపాడు నందు పని చేయుటకు సూపర్‌వైజర్స్ & DEO'S కావలెను. Q: ఇంటర్ ఆపైన mail: hr@tssupplychain.com 62819 85267

■ Communication Skill trainers. Qly Any UG/PG, Age : Below 30Years, Sal: 15k-25k Send CV to hr.zealcareers@gmail.com. Contact 95333 83800, 97005 52483.